నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
1
సోమవారం | డిసెంబర్ 30, 2024 | www.navatelangana.com

మౌన దీక్ష చేపట్టి ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



సమగ్ర శిక్షా కాంట్రాక్టు ఉద్యోగ ఉపాధ్యాయులు ఆదివారం నోటికి గుడ్డ కట్టుకుని మౌన దీక్ష చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనను వ్యక్తం చేశారు. వారి డిమాండ్లను పరిష్కరించాలని నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 20వ రోజుకు చేరుకుంది. 20 రోజులుగా సమ్మె చేయడంతో కేజీబీవీలో చదువుతున్న బడుగు బలహీన వర్గాల, పేద విద్యార్థుల చదువులు నిలిచిపోయాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘాల అధ్యక్షులు గంగాధర్, నరేశ్, గజేందర్, నరేశ్, వాణి, రాము, ప్రమోద్, తిరుమల పాల్గొన్నారు.

రాయి సెంటర్ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తాంసి

భీంపూర్ మండలం నూతన నూతన రాయి సెంటర్ కార్యవర్గాన్ని ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సార్మేడి రాయిసిడాం మానిక్‌రావ్, ఉప సార్మేడి మడావి పాండురంగ్. ఖజానా దార్ సుర్పం సోమేశ్వర్, కోశాధికారి వినోద్, ప్రచార కార్యదర్శి లింబాజీ, సురేశ్‌లను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కమిటీ మూడు సంవత్సరాల వరకు కొనసాగుతుందని అన్నారు. రాయి సెంటర్ నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో కార్యవర్గంలో చోటు కల్పించిన మండల ఆదివాసీ గిరిజన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివాసి గిరిజన హక్కుల సాధనకు తమ వంతుగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన నాయకులు పాల్గొన్నారు.

స్మరించుకున్న అలనాటి తీపి జ్ఞాపకాలు



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1998-99 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. అలనాటి తీపి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. నాటి విద్యాబోధనతోనే నేటి ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందని గురువులను కొనియాడారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించి, విద్యా బుద్ధులు నేర్పిన గురువులను శాలువాతో ఘనంగా సన్మానించారు. 25 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరూ కలువడం తమకెంతో సంతోషంగా ఉందని విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వమని ఉపాధ్యాయులు అన్నారు. పూర్వ విద్యార్థులు పాఠశాలలో చదివిన నాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. అనంతరం గ్రూప్ ఫోటోలు దిగి, సామూహిక భోజనాలు చేశారు. 25 సంవత్సరాల తర్వాత కలిసి చదివిన మిత్రులంతా ఒకచోట కలుసుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. యోగా క్షేమాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఈఓ నారాయణ, మాజీ హెచ్ఎం శివాజీ, మాజీ ఉపాధ్యాయులు కాంబ్లే ఉత్తం, కిషన్‌రావు, మల్లేశం, మహేష్, మారుతిరావు, పూర్వ విద్యార్థులు జైస్వాల్, నరేష్ లాల్, గజానంద్, గణేష్, సురేష్, మల్లేష్, మానిక్‌రావు, జైపాల్, మనోజ్ పాల్గొన్నారు.

తండాల్లో భజన కార్యక్రమాలపై ప్రచారం



నవతెలంగాణ-ఉట్నూర్

తండాల్లో తమ గాత్ర భజనలతో, సాహిత్యంతో బంజారా సంస్కృతి, సాంప్రదాయాలను జాగృతి చేస్తున్న భజనకారులను సన్మానించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు కవన కోకిల జాదవ్ బంకట్‌లాల్ అన్నారు. ఆదివారం తండాల్లో తిరుగుతూ భజనకారులకు ఆహ్వాన పత్రికను అందజేశారు. జనవరి 5న ఆదివారం జాదవ్ చత్రునాయక్ ఫంక్షన్ హల్ పెర్కగూడలో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పౌరదేవి పీఠాధిపతి శ్రీ బాబుసింగ్ మహారాజ్ హాజరవుతున్నారని అన్నారు. అదేవిధంగా డాక్టరు గోనా నాయక్, విశిష్ట అతథులుగా రాథోడ్ భీంరావ్, శ్రీ ధర్మా నాయక్, రాథోడ్ ప్రకాశ్, గౌరవ్ అతిథులుగా కవన కోకిల జాదవ్ బంకట్ లాల్, రాథోడ్ శ్రావణ్, అల్లాఉద్దల్, ప్రత్యేక అతిథిగా ధారవత్ ప్రవీణ్ నాయిక్ వస్తున్నారని బంజారా రచయితల వేదిక అధ్యక్షులు డాక్టర్ ఇందల్ సింగ్ బంజారా, ప్రధానకార్యదర్శి జాదవ్ ధరంసింగ్, సభ్యులు జాదవ్ మురళి, చవాన్ పరమేశ్వర్, వినోద్, గోవింద్, ముకుంద్, సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామ గ్రామం నుంచి నాయక్, కారోబారి, డావ్, గెర్య, మాన్కరి సమస్త బంజారా ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరారు.

జిల్లా యువజన కాంగ్రెస్ విజేతలకు సన్మానం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మావల మండల కేంద్రంలోని తిరుమల క్లాసిక్ గార్డెన్‌లో ఆదివారం ఇటీవల నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో విజయం సాధించిన జిల్లా అధ్యక్షకార్యదర్శ సభ్యులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, నూతనంగా ఎన్నికైన నాయకులను అభినందిస్తూ, మరింత భవిష్యత్తులో ఇదే స్ఫూర్తిదాయకంగా తీసుకుని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన ప్రతీ ఒక్కరికి శుభాభినందనలు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో మరింత కష్టపడి విజయావకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. కేవలం వ్యక్తుల కోసం కాకుండా పార్టీ కోసం కష్టపడాలని అన్నారు. ఒక సాధారణ కార్యకర్తగా దాదాపు 20 ఎండ్లుగా పార్టీకోసం కష్టపడుతూ ఉన్న తనకు డీసీసీ అధ్యక్ష పదవి అడిగే అవకాశం వచ్చిందని అన్నారు. గెలిచిన యువ నాయకులు అందరూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే స్థాయి పదవికి సైతం పోటీచేసేలా కష్టపడాలని, అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని భరోసానిచ్చారు. ప్రజల క్షేమాన్ని కాంక్షిస్తూ, నిబద్ధతతో ముందుకు సాగాలని అన్నారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చరణ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శి శాంతన్‌రావ్, ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు నహిద్, ఉపాధ్యక్షుడు రూపేష్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అర్బత్, పరమేశ్వర్, బోథ్ నియోజకవర్గ అధ్యక్షుడు పొతారెడ్డి, ఉపాధ్యక్షుడు అనీష్, టౌన్ ప్రెసిడెంట్ సుగత్, ఉపాధ్యక్షుడు రంజిత్, జైనథ్ అధ్యక్షుడు రాకేష్, కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నలిమెల నవీన్‌రెడ్డి, నరసింహ చారి, ఫేరోజ్ పాల్గొన్నారు.

వెట్టిచాకిరి బతుకులు..!

- అరకొర వేతనాలు..పని ఒత్తిడితో సతమతం
- ఉద్యోగ భద్రత..వేతనాల పెంపు కోసం పోరాటాలు
- ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురవుతున్న స్కీం వర్కర్లు
- ఈ ఏడాదిలోనూ సమస్యలకు లభించని పరిష్కారం

ప్రజారోగ్యం..పేద విద్యార్థుల చదువు..వారి ఆకలి తీర్చడం.. ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడం వంటి కీలక పనులు చేస్తున్న స్కీం వర్కర్ల పరిస్థితి దయనీయంగా మారింది. శక్తికి మించి పని..అరకొర వేతనాలతో అనేక ఏండ్లుగా అవస్థలు పడుతున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వండని.. ఉద్యోగ భద్రత కల్పించాలని.. వేతనాలు పెంచాలని పోరాటాలు చేసినా ఎలాంటి ఫలితం దక్కడం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి కారణంగా వివిధ ప్రభుత్వ శాఖలు, విభాగాల పరిధిలో వేలాది మందికి తీవ్ర అన్యాయం జరుగుతోంది. ఏండ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నా ప్రభుత్వాలు మాత్రం గుర్తించడం లేదు. అరకొర వేతనాలతో పని ఒత్తిడికి గురవుతూ వెట్టిచాకిరి చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది సైతం అనేక పోరాటాలు నిర్వహించినా ఎలాంటి ప్రయోజనం కనిపించలేదు.



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ పథకాలను సమర్థవంతంగా లబ్ధిదారులకు చేరవేయడంలో స్కీం వర్కర్లది కీలక పాత్ర. ఆయా పథకాల అమలు కోసం నిరంతరం క్షేత్రస్థాయిలో శ్రమిస్తుంటారు. కానీ ప్రభుత్వాలు మాత్రం వీరికి సౌకర్యాలు కల్పించడంలో మాత్రం విఫలమవుతుంటాయి. వేతనాల పెంపు, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, ఆరోగ్యకార్డులు లేకపోవడం వంటి సమస్యలు పట్టిపీడిస్తున్నా తమ కర్తవ్యాన్ని మాత్రం వదలడం లేదు. ఇందులో అధికంగా అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఐకేపీ వీఓఏలు, నేషనల్ హెల్త్ మిషన్(ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగులతో పాటు సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులతో పాటు వివిధ శాఖల పరిధిలో స్కీం వర్కర్లు వేలాదిగా పనిచేస్తున్నారు. అరకొర వేతనాలతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీలకు ప్రభుత్వం రూ.12,500 గౌరవ వేతనం అందించగా.. ఆశా కార్యకర్తలకు పారతోషికం పేరుతో కేవలం రూ.9750 మాత్రమే అందజేస్తోంది. ఇక మధ్యాహ్న భోజన కార్మికుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. వీరికి కేవలం గౌరవ వేతనం పేరుతో రూ.1800 మాత్రమే అందజేస్తోంది. ఇలా ఆయా విభాగాల్లో పనిచేస్తున్న స్కీం వర్కర్లందరికీ తక్కువ వేతనాలు వస్తుండటంతో ఆర్థికభారంతో జీవనం సాగిస్తున్నారు. ఇక పేద విద్యార్థులకు విద్యనందించడంతో పాటు విద్యాశాఖ కార్యకలాపాల్లో కీలకపాత్ర పోషిస్తున్న సమగ్ర ఉద్యోగులు సైతం వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత కోసం అనేక ఏండ్లుగా పోరాడుతున్నారు. కానీ ప్రభుత్వాల నుంచి స్పందన మాత్రం కనిపించడం లేదు.

పోరాడుతున్నా.. ఫలితమేదీ..?

వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత, ఇతరాత్ర సౌకర్యాలు కల్పించాలని స్కీం వర్కర్లు అనేక ఏండ్ల నుంచి పోరాడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో అంగన్‌వాడీలు సుమారు 8వేల మంది వరకు ఉండగా సమగ్ర శిక్షా ఉద్యోగులు 2400మందికి పైగా ఉంటారు. వీరితో పాటు ఆశా కార్యకర్తలు 2వేల మంది వరకు ఉంటారు. మిగితా విభాగాలకు చెందిన వారు సైతం వందల సంఖ్యలోనే ఉంటారు. అంగన్‌వాడీ ఉపాధ్యాయులు చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. ఆశా కార్యకర్తలు గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సంరక్షకులుగా సేవలందిస్తున్నారు. కరోనా కాలంలో వీరి సేవలను గుర్తించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యుహెచ్ఓ) గ్లోబల్ హెల్త్ లీడర్ అవార్డును ప్రకటించింది. వీరి సేవలను ప్రపంచం గుర్తిస్తున్నా ప్రభుత్వాలు గుర్తించడం లేదని స్కీం వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యల పరిష్కారానికి సమ్మెలు చేపట్టడం.. చలో హైదరాబాదు వంటి కార్యక్రమాలు నిర్వహించడం, ధర్నాలు, రాస్తారోకోలు చేసి ప్రభుత్వానికి పలుమార్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వేతనాలు పెంచుతామని..వివిధ సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వాలు హామీలు ఇస్తున్నా వాటిని నెరవేర్చడంలో మాత్రం నిర్లక్ష్యం కనబరుస్తున్నాయి. ఈ ఏడాది సైతం అనేక పోరాటాలు చేపట్టినా ప్రభుత్వాలు మాత్రం స్పందించడం లేదు. ఇటీవల ఆశా కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్త బస్సు జాత చేపట్టారు. ఇక సమగ్ర ఉద్యోగులు కొన్ని రోజుల నుంచి విధులు బహిష్కరించి సమ్మె చేపడుతున్నారు. కనీసం వచ్చే ఏడాదైనా ప్రభుత్వాలు స్పందించి సమస్యలు పరిష్కరించాలని వివిధ శాఖలకు చెందిన స్కీం వర్కర్లు కోరుతున్నారు.

2024 నవతెలంగాణ విద్యా, వైద్యం రౌండప్



నేడు వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన

- నిరసనను జయప్రదం చేయాలని పిలుపు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



అమిత్‌షాను బర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 30న దేశవ్యాపితంగా నిరసన కార్యక్రమాల పిలుపులో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని సుందరయ్య భవనంలో వామపక్షాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ రాజ్యాంగం రచించిన అంబేద్కర్‌ను అమిత్‌షా అవమానించేలా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ఆయన స్వచ్ఛందంగా తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా సోమవారం నిర్వహించే నిరసన కార్యక్రమానికి వామపక్షాల నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్, నాయకులు చిల్కా దేవిదాస్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు నంది రామయ్య, నాయకులు జగన్ సింగ్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వెంకట్ నారాయణ, సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు బండి దత్తాత్రి పాల్గొన్నారు.

సెమీ కండక్టర్ల తయారీలో శిక్షణ

నవతెలంగాణ-ఉట్నూర్

భవిష్యత్‌లో సెమీ కండక్టర్ల పాత్ర కీలకం కానున్నదని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ టి.ప్రతాప్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ సహకారంతో ఆన్‌లైన్‌లోనే ఉచిత శిక్షణ అందించనున్నట్టు వెల్లడించారు. సెమీ కండక్టర్ల చిప్ తయారీపై ఆన్‌లైన్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తామని వెల్లడించారు. శిక్షణ కోసం ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, కంప్యూటర్స్, ఐటీ, సాఫ్ట్‌వేర్ తత్సమాన సాంకేతిక కోర్సుల్లో, పదో తరగతి ఉత్తీర్ణులైన వారు, ఇంటర్, ఐటీఐ, పాలిటెక్నిక్, బీటెక్, ఎంటెక్, బీఎస్సీ, ఎంఎస్సీ, యూజీ, పీజీ విద్యార్థులు అర్హులని వివరించారు. ఎస్ఎస్ఈసీ ద్వారా సర్టిఫికెట్ అందిస్తామని పేర్కొన్నారు. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.స్కిల్‌ఇండియాడిజిటల్.గావ్.ఇన్‌లో ఈ నెల 31లోగా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అన్ని యూజీ కోర్సుల గణిత, భౌతిక, కంప్యూటర్ విద్యార్థులు విధిగా నమోదు చేసుకోవాలని సూచించారు.అర్హులైన వారు ఈనెల 31లోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

మన ఊరు కౌఠ(బి)-2025 క్యాలెండర్ అవిష్కరణ



నవతెలంగాణ-బోథ్

మన ఊరు కౌఠ(బి)-2025 క్యాలెండర్‌ను ఆదివారం మండలంలోని కౌఠ(బి) గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంపై క్యాలెండర్ ఏర్పాటు చేయడం గొప్ప ఆలోచన అన్నారు. ఉపాధ్యాయులు యాల్ల లింగారెడ్డి ఆలోచనతో ప్రత్యేకంగా గ్రామంపైనే క్యాలెండర్ రూపకల్పన చేసి ఉచితంగా గ్రామంలో ప్రతీ కుటుంబానికి అందజేయాలని వచ్చిన గొప్ప ఆలోచన అని అన్నారు. గ్రామంలో ప్రతీ ఒక్కరికీ గ్రామంపై ప్రేమ ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న అందరూ ఐక్యమత్యంగా ఉండి అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎలాంటి అవసరం ఉన్న మీ అన్నగా నియోజకవర్గ ఎమ్మెల్యేగా 24 గంటలు అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామంలో కొమురవెళ్లి మల్లికార్జున స్వామి బోనాల జాతరలో పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. గుడి నిర్మాణం పూర్తి చేసే బాధ్యత నాపై ఉందన్నారు. త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేయిస్తానని అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

క్రీడల్లో గెలుపోటములు సహజమని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్, అనిల్ జాదవ్ యువసేన కబడ్డీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. భగత్ వినోద్ స్మారక కబడ్డీ టోర్నమెంట్ గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.15వేలు బహుమతిని ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 5న ప్రారంభమైన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గెలిచిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.25వేలను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, రెండో బహుమతిగా రూ.15వేలను మాజీ మంత్రి జోగు రామన్న అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు క్రీడల్లో రాణించాలని యువకులకు క్రీడల్లో తప్పకుండా తమ ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజారాం, యువజన సంఘం అధ్యక్షులు డుబ్బుల చంద్రశేఖర్, నాయకులు చిలుకూరి భూమన్న, జనార్ధన్, శరత్ కృష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన ప్రజాసేవా భవన్‌ను సందర్శించారు. నియోజకవర్గ ఇన్‌చార్జీ కంది శ్రీనివాస్‌రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులతో పాటు ఇతర విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఆయనను పలువురు నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలని చెన్నూర్ ఎమ్మెల్యే సూచించారు. ప్రజాపాలన, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి ఒక్క లబ్దిదారుడు పథకాలు వినియోగించేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, మాజీ జెడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, కొండ గంగాధర్, సామ రూపేష్‌రెడ్డి, కృష్ణరెడ్డి, కందుల సుకేందర్, రాకేష్, నరిగి ఆశన్న యాదవ్ ఉన్నారు.

టీయూటీఎఫ్ క్యాలెండర్ అవిష్కరణ

నవతెలంగాణ-నార్నూర్

మండల కేంద్రంలోని జెడ్పీ ఎస్ఎస్ పాఠశాలలో ఆదివారం ఏంఈఓ పవార్ అనిత టీయూటీఎఫ్ మండల కార్యవర్గం ఆధ్వర్యంలో క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం తరుపున ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఉర్దూ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. ఆదివారం ఖానాపూర్ మండలం ఎర్వచింతల్ గ్రామంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరంలో మున్సిపల్ చైర్మెన్ పాల్గొని మాట్లాడారు. పేద ప్రజలు వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-బోథ్



మండలంలోని మర్లపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణ శెట్టికి సీఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన రూ.17వేల 500 విలువ గల చెక్కును ఆదివారం నేరడిగొండలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకంలో ఆర్థిక సాయం అందించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు అంబారావ్ రూప్ సింగ్, రవి పాల్గొన్నారు.

మనుస్మృతిని అమలు చేసే కుట్రలో కేంద్రం

- అమిత్‌షా వ్యాఖ్యలపై ఖండన
- పదవికి రాజీనామా చేయాలని డిమాండ్
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

దేశంలో మనుస్మృతిని అమలు చేయాలనే ఆలోచనలో భాగమే పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడారని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. ఆదివారం పట్టణంలోని బాశెట్టి మాధవరావు విజ్ఞాన కేంద్రంలో అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు, భారత రాజ్యాంగంపై ప్రభావం అనే అంశంపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బాశెట్టి మాధవరావు భవనంలో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొని అమిత్‌షా వ్యాఖ్యలను ఖండించారు.

ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను అమలు చేస్తున్న బీజేపీ...

ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర నాయకులు బండారు రవి కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగంలో సమానత లేదని, ఇది ఇతర దేశాల నుంచి తెచ్చిందని ఆర్‌ఎస్‌ఎస్ ముందునుంచే చెబుతుందన్నారు. ఈ దేశంలో మనుస్మృతిని అమలు చేసేలా యోచనలో ఉందన్నారు. బీజేపీ కూడా ఆర్‌ఎస్‌ఎస్ విధానాలను అమలు చేస్తుందని ఆరోపించారు. రాజ్యాంగం రచించి ఇచ్చిన మహానీయుడు అంబేద్కర్‌ను పార్లమెంట్ సాక్షిగా అవమాన పరిచేలా కేంద్ర హోంమంత్రి మాట్లాడారన్నారు. రాజ్యాంగం ద్వారా లబ్దిపొందుతున్న ప్రతి ఒక్కరూ వ్యాఖ్యలపై ఆందోళనలు చేయాలన్నారు. అమిత్‌షాను పార్టీ నుంచి బహిష్కరించడం, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అమిత్‌షాకు అండగా ఉండటం సరికాదని, వెంటనే హోంమంత్రి పదవికి స్వచ్ఛంద రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంపై ఒత్తిడిని పెంచేలా ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్టు తెలిపారు. భారత రాజ్యాంగాన్ని మార్చి దాని స్థానంలో మనుస్మృతిని తీసుకురావాలన్న ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలో భాగమేనని అన్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ నాయకులు అనేక సార్లు భారత రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ మాట్లాడారని గుర్తుచేశారు. అంబేద్కర్ లౌకిక వాదీ కావడమే బీజేపీ దృష్టిలో నేరమని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశాన్ని అగ్రవర్ణ ఆధిపత్య హిందూ రాజ్యాంగ మార్చాలనే కుట్రలో భాగంగా ఆర్‌ఎస్‌ఎస్ బీజేపీ ప్రయత్నమని ఆరోపించారు. ఈ కుట్రను మెజార్టీ దేశ ప్రజలు సహించరని అన్నారు. కాగా అమిత్‌షా మాటలను బలపరుస్తూ మోడీ మాట్లాడటం అన్యాయమని అన్నారు. అనంతరం భారత రాజ్యాంగ పరిరక్షణ వేదికను ఏర్పాటు చేశారు. కమిటీ హడహక్ కమిటీని ఏర్పాటు చేశారు. పూర్తి స్థాయి కమిటీని జనవరి 5న ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు విజ్జగిరి నారాయణ, సాజిదోద్దిన్, కాంగ్రెస్ నాయకులు మునిగెల నర్సింగ్, బోర్ల శంకరయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిర్ర దేవేందర్, నాయకులు చిల్కా దేవిదాస్, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు నంది రామయ్య, నాయకులు జగన్ సింగ్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బి.వెంకట్ నారాయణ, అంబేద్కర్ సంఘాల జేఏసీ జిల్లా కార్యదర్శి దర్శనాల నగేష్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, పట్టణ నాయకులు ఆర్.సురేందర్, ఐద్వా నాయకులు లంక జమున, ఆర్.మంజుల, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎస్.స్వామి, కె.ఆశన్న, గిరిజన సంఘం నాయకులు ఆత్రం కిష్టన్న, ఉయికే విష్ణు, కేవీపీఎస్ నాయకులు ముకినిపెల్లి గంగన్న పాల్గొన్నారు.



డిజిటల్ కంటెంట్‌తో మెరుగైన బోధన



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రభుత్వ విద్యా కేంద్రాల్లోను డిజిటల్ మధ్యమాలు అందుబాటులోకి వచ్చాయని, వాటితో బోధన చేస్తే అభ్యసనా సామర్థ్యాలు మెరుగవుతాయని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉపకరించేలా జైనథ్ మోడల్ స్కూల్, కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు గోస్కుల సత్యనారాయణ రూపొందించిన ఉచిత డిజిటల్ కంటెంట్‌ను ఆయన ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరానికి సంబంధించిన అధ్యాయాలను పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలు, మోడల్ స్కూల్, కేజీబీవీ విద్యార్థుల కోసం ఇంగ్లీష్ మీడియంలో రూపొందించిన కంటెంట్ ఇటు బోర్డు పరీక్షలతో పాటు అటు నీట్ లాంటి పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా తయారు చేసినట్టు సత్యనారాయణ తెలిపారు. సీడీ, లింక్, క్యూఆర్ కోడ్ ద్వారా ఉచితంగా ఈ సదుపాయం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ప్రణీత, కేజీబీవీ జిల్లా ప్రత్యేకాధికారి ఉదయశ్రీ, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఆరోగ్య పాఠశాల సంధానకర్త అజయ్, ప్రిన్సిపల్ రాము పాల్గొన్నారు.

ఆటల్లో గెలుపోటములు సహజం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆటల్లో గెలుపొటమలు సహజమని ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం స్టేడియంలో సీఎం కప్ జోనల్ స్థాయి తైక్వాండో క్రీడ పోటీల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఓలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ఆటలకు ఆదరణ ఇస్తుందన్నారు. గ్రామీణ స్థాయిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి సీఎం కప్ క్రీడ పోటీలను నిర్వహిస్తుందన్నారు. జిల్లా స్థాయిలో క్రమశిక్షణతో రాణించి, ఎంపికైన క్రీడకారులు రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మెడల్స్ తీసుకువచ్చే ప్రయత్నం చేయాలన్నారు. గెలుపోటములు సహజమని, ప్రయత్నించడంలో తప్పులేదన్నారు. మారుమూల జిల్లా అయిన ఆదిలాబాద్‌లో టాలెంట్ ఉందని, తమ సత్తా చూపి పేరు నిలపాలన్నారు. కార్యక్రమంలో డీవైఎస్‌ఓ వెంకటేశ్వర్లు, గిరిజన క్రీడాలాభివృద్ధి అధికారి పార్థసారథి, పేటా సంఘం కార్యదర్శి ఎన్.స్వామి, పీడీ హరిచరణ్, కరాటే మాస్టర్ విరేష్ ఉన్నారు.

కేజీబీవీ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

సీపీఐ(ఎం) నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కేజీబీవీ పాఠశాలల పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఫసిఉద్దీన్ మాట్లాడుతూ కేజీబీవీలు విద్యాహక్కు కోసం నిర్మించిన ప్రత్యేక పాఠశాలలుగా కాకుండా, సమస్యల నిలయాలుగా మారిపోయాయని ఆక్షేపించారు. పాఠశాలలో సరైన వసతులు లేకపోవడం, పరిశుభ్రత లోపించడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, ముఖ్యంగా గదుల కొరత, నీటి సమస్య, బోధన, బోధనేతర సిబ్బంది సమ్మె కారణంగా విద్యార్థుల చదువులు దెబ్బతింటున్నాయని అన్నారు. ఈ సమావేశంలో డి.పోశెట్టి, నిర్మల్ పట్టణ కార్యదర్శి తొడసం శంబు, శాఖ కార్యదర్శులు సాయిరెడ్డి, అతిక్, పంద్రం ఆనంద్‌రావు పాల్గొన్నారు.

సీఆర్టీల సమ్మెకు ఎంపీ మద్దతు



నవతెలంగాణ-ఉట్నూర్

ఉట్నూర్ ఐటీడీఏ ఎదుట గత 14 రోజులుగా కొనసాగుతున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ సమ్మెకు ఆదివారం ఎంపీ గొడం నగేష్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఆర్టీ ఉపాధ్యాయులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందన్నారు. 14 రోజులు గడిచిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సీఆర్టీల డిమాండ్లను పరిష్కరించి, వారికి విధుల్లో చేర్చుకొని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల నుంచి 1200 మంది ఉపాధ్యాయుల, విద్యార్థులకు ఫీజులు చెల్లించక ఇంట్లో ఉంచుకోవడం జరుగుతుందని, వారికి నెలవారిగా వేతనాలు ఇచ్చి వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రితేష్ రాథోడ్, సుమన్‌బాయి, శేషారావు, బాలాజీ, నాయకులు, సీఆర్టీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని ఏమాయికుంట, మెండపల్లి గ్రామాల్లో ఇటీవల చనిపోయిన బాధిత కుటుంబాలను ఎంపీ గొడం నగేష్, ఎమ్మెల్యే పాయల శంకర్‌తో కలిసి పరామర్శించారు. మెండపల్లి గ్రామానికి చెందిన ముండే సుధాం, ఏమాయికుంట గ్రామానికి చెందిన తగ్రే పరశురామ్, బీజేపీ ఆదిలాబాద్ జిల్లా గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షుడు మరప రాజు అనారోగ్యంతో బాధ పడుతుండగా విషయాన్ని తెలుసుకుని ఇరు కుటుంబాలను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యే వెంట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సిడం భీంరావు, మండలాధ్యక్షులు ఆరేల్లి రాజలింగం, జిల్లా నాయకులు అర్క ఖమ్ము, కేంద్రే బాలాజీ, మండల ప్రధాన కార్యదర్శులు రాథోడ్ భీంరావు, కనక హన్మంతు, ముండే రాజేశ్వర్, ముండే సాయి నందన్, నాయకులు సునీల్ పాల్గొన్నారు.

సమగ్ర ఉద్యోగుల పోరాటం న్యాయబద్ధమైనది

- అఖిల పక్షం నాయకుల సంఘీభావం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న పోరాటం రాజ్యాంగ, న్యాయబద్ధమైనదని, పీసీసీ హోదాలో సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ఎదుట ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. ఆదివారం సమ్మె 20వ రోజుకు చేరుకోగా, సమ్మె శిబిరాన్ని అఖిలపక్షం నాయకులు సందర్శించి, సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు బండి దత్తాత్రి, విజ్జగిరి నారాయణ, దర్శనాల మల్లేష్, వెంకట్ నారాయణ, మునిగెల నర్సిములు, నంది రామయ్య, దేవేందర్ మాట్లాడారు. ఉద్యోగులు కోరుతున్నవి కోరికలు కావని, తమకు జరగాల్సిన న్యాయం అన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. అఖిలపక్ష అద్వర్యంలో ఉద్యోగుల మద్దతుగా సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని పేర్కొన్నారు. కాగా ఇచ్చోడ విశ్రాంత ఎంఈఓ ఆర్.నారాయణ, బేల సీసీఓ, ఎంఐఎస్ అతుల్, మిథున్ కలిసి అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పి.రవీందర్, ప్రియాంక, పార్థసారథి, రవి, వెంకటి, కేశవ్, ప్రశాంత్ రెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతు బజార్ ఎదుట రైతుల ఆందోళన

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



పట్టణంలోని రైతుబజార్ బయట వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడంతో లోపలకు వినియోగదారులు రావడం లేదని రైతులు ఆందోళన చేపట్టారు. ఆదివారం రైతు బజార్ లోపల ఉన్న దుకాణాలు ఏర్పాటు చేసుకున్న రైతులు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ అక్కడి చేరుకున్నారు. విషయం తెలుసుకొని రైతులను సముదాయించారు. అనంతరం రైతుబజార్ ఎదుట ఏర్పాటు చేసిన కూరగాయల తోపుడు బండ్లను అక్కడి నుంచి తొలగించారు. ఈ సందర్భంగా సీఐ సునీల్ కుమార్ మాట్లాడుతూ రైతుల కోసం రైతు బజార్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కానీ రోడ్డుపైకి వచ్చి దుకాణాలను ఏర్పాటు చేయడంతో గిరాకి లోపలకు రావడం లేదని పలువురు ఫిర్యాదు చేశారన్నారు. వారి ఫిర్యాదు మేరకు దుకాణాలను తీసివేయడం జరిగిందన్నారు. రోడ్లపై దుకాణాలుండటంతో ప్రజలతో పాటు ట్రాఫిక్ సమస్య కూడా వస్తుందన్నారు. రోడ్లపై దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్సీ కులాలను విభజిస్తే రిజర్వేషన్లు తొలగిపోతాయి

- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్
- మాలలు ఐక్యంగా ఉండి పోరాడాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

డా.బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో ఎస్సీ కులాలను విభజిస్తే భవిష్యత్తులో వారి రిజర్వేషన్లు పూర్తిగా తొలగిపోయే ప్రమాదముందని ఆర్టికల్ 341లో పొందు పర్చారని చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం పట్టణంలోని మాల సంక్షేమ సంఘం భవనం ఆవరణలో నిర్వహించిన జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో మాలలు తక్కువ సంఖ్యలో ఉన్నారని వారిని పట్టించుకునే అవసరం లేదని, వ్యతిరేక ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మాలల ఆత్మగౌరవం కోసం సింహగర్జన బహిరంగ సభతో మాలలను విమర్శించే వారికి చెంపపెట్టులాగా చేశారన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మాలల సింహగర్జన బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. కొందరు రాజకీయ నాయకులు తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని రాజకీయాలు చేశారని అన్నారు. కానీ తానెప్పుడు పార్టీకి వ్యతిరేకంగా పోలేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పులో న్యాయమూర్తికి దళితులపై ఉన్న కోపం కనిపిస్తోందని పేర్కొన్నారు. జడ్జిమెంట్‌లో ఎస్సీ వర్గీకరణలో కేవలం సమాచారం సేకరించి రిజర్వేషన్ ద్వారా ఎవరు ఎక్కువ లబ్ది పొందారో వివరాలు అందజేసి వారికి రిజర్వేషన్ పెంచాలని మాత్రమే ఉందని స్పష్టం చేశారు. మాలలు గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ ఉద్యోగాలలో ఎంత మేరకు లబ్ది పొందారో వివరాలు సేకరించాలని తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా డా.బిఆర్ అంబేద్కర్‌పై విషం చిమ్ముతున్నారని విమర్శించారు. రాజ్యాంగ నిర్మాతపై విమర్శలు చేయడం ఫ్యాషన్ అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుప్రీం కోర్టు జడ్జిమెంట్‌పై త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి కార్యచరణ రూపించాలని సూచించారు. జిల్లాల వారిగా మాల జేఏసీలు ఏర్పాటు చేసి, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే వివేక్‌ను గజమాలతో సన్మానం చేశారు.

మాలలపై నోరు పారేసుకుంటే ఊరుకోం...

మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య

మాలలపై నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని, కబర్ధార్ మంద కృష్ణ అని అన్నారు. మంద కృష్ణకు రాజ్యాంగ నిర్మాత డా బిఆర్ అంబేద్కర్‌పై గౌరవం ఉంటే మాలలకు చావు డప్పు కొట్టడం కాకుండా కేంద్ర మంత్రి అమిత్‌షాకు చావు డప్పు కొట్టాలని హితవు పలికారు. సుప్రీ కోర్టు ఎస్సీ వర్గీకరణ చేయాలని తీర్పు ఇవ్వలేదని కేవలం సూచనలు మాత్రమే చేసిందని, దీనిని మాలలు గమనించాలని కోరారు. మాలలు తక్కువగా ఉన్నారని కొందరు రాజకీయ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాష్ట్రంలో మాలలు జనాభాలో రెండవ స్థానంలో ఉన్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ సింహగర్జనతో మాలల సత్తా చూపెట్టామని, దేశంలోనే ఒక కులం ఇలాంటి బహిరంగ సభ ఎక్కడా జరగలేదని పేర్కొన్నారు. మాల విద్యార్థులు, ఉద్యోగులు, మహిళలు, యువకులు, నాయకులు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు.

ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి..

తెలంగాణ ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని మాల సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని మాల సంక్షేమ సంఘ భవనం ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన భవిష్యత్ కార్యాచరణ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి పథకాల వారిగా లబ్ది పొందిన 59 షెడ్యూల్డ్ కులాల వారీగా వివరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం 15 శాతం నుంచి 22 శాతానికి రిజర్వేషన్ పెంచాలని, వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగుల వివరాలు కులాల వారిగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షేమ ఫలాలు దళితబంధు లబ్దిదారుల జాబితా వివరాలను కులాల వారీగా విడుదల చేయాలని కోరారు. గురుకుల ఓవర్సీస్ విద్యా రంగాల్లో లబ్ది పొందిన మాల, మాదిగ ఉపకులాల వారీగా లెక్కలతో శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాల సంఘం జేఏసీ రాష్ట్ర చైర్మెన్ చెన్నయ్య, కన్వీనర్ సర్వయ్య, ఓయూ జేఏసీ నాయకులు మందాల భాస్కర్, విశ్రాంత చీఫ్ ఇంజనీర్ బాలారాజు, మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రాజేశ్వర్, స్వరూప, మేకల మల్లన్న, మధుకర్, సర్వయ్య, లక్ష్మినారాయణ, దేవన్న, ప్రహ్లాద్, రాజేశ్వర్, ఎల్క రాజు, మల్లన్న, పాల్గొన్నారు.



సాంస్కృతిక శిక్షణకు సుందిళ్ల రమేష్ ఎంపిక

నవతెలంగాణ-కాగజ్‌నగర్



నూతన విద్యా విధానంలో భాగంగా ఎంఈపీ 2020లో భాగంగా భారత ప్రభుత్వం సాంస్కృతిక శాఖ నిర్వహించే శిక్షణకు సుందిళ్ల రమేష్ ఎంపికయ్యారు. పప్పెట్రీ బొమ్మల ద్వారా విద్యా బోధన పాఠశాల విద్యార్థులకు ఎలా బోధించవచ్చు అనే అంశంపై అస్సాం రాష్ట్రంలోని గౌహుతిలో 15 రోజుల శిక్షణా కార్యక్రమానికి తెలంగాణలోని పదిమంది నిష్ణార్థులైన ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఇందులో కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ మండలవాసీ ఆయన చారిగాం ప్రాథమిక పాఠశాలకు చెందిన సుందిళ్ల రమేష్ ఉపాధ్యాయుడని ఎంపిక చేశారు. ఈ శిక్షణ ద్వారా బొమ్మలతో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారి ఉన్నతికి పాటుపడతానని సుందిళ్ల రమేష్ పేర్కొన్నారు.

సమగ్ర వివరాలు సేకరించాలి


నవతెలంగాణ-సిర్పూర్(టీ)



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇంటింటికి వెళ్లి సమగ్రమైన వివరాలు సేకరించాలని ఎంపీడీఓ సత్యనారాయణ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆదివారం మండలంలోని అచ్చెల్లి గ్రామ పరిధిలోని ఆరెగూడెం, మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో చేపడుతున్న ఇంటింటి సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటికెళ్లి కుటుంబ యజమానితో పూర్తి వివరాలను సేకరించాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్న నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అచ్చెల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి మౌనిక, సిర్పూర్-టి కార్యదర్శి తిరుపతి ఉన్నారు.

అందరి చూపు..రిజర్వేషన్ల పైనే

- స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ
- గెలుపు వ్యూహాల్లో రాజకీయ పార్టీలు



నవతెలంగాణ-కెరమెరి

రానున్న ఎన్నికల సంస్థల్లో రిజర్వేషన్ ఎలా ఉంటాయనే దానిపై అందరూ దృష్టి కేంద్రీకరించారు. ప్రభుత్వం సంక్రాంతి కానుకగా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల కసరస్తు ప్రారంభించింది. గ్రామాల వారీగా ఓటర్ల జాబితా వార్డుల వివరాలను జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయానికి నివేదించారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో మొత్తం సుమారు 5 లక్షల 60 వేల 719 మంది నివాసిస్తున్నారు. వీరిలో పురుషులు 2,80,636 మంది కాగా, మహిళలు 2,80,083 మంది ఉన్నారు. గ్రామీణ ప్రాంత జనాభా ఎక్కువగా ఉండి మొత్తం 4 లక్షల 33 వేల మంది పైగా గ్రామీణ ప్రాంతాల్లో నివసం ఉంటున్నారు. జిల్లాలో సుమారు 10 మంది ఇతరులున్నారు.

జిల్లాలో 15 మండలాల్లో 335 జీపీలు

గ్రామపంచాయతీలు 335 ఉన్నాయి. మొత్తం 2784 వార్డులున్నాయి. జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు కసరత్తు జరుగుతుంది. 15 మండలాల్లో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. గత నెల ఐదవ తేదీ నుంచి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించి, అధికార యంత్రాంగం సర్వే డేటాను కంప్యూటర్‌లో పొందుపరిచింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసేందుకు నిమగ్నమైంది.

అభ్యర్థుల ఎంపికలో ప్రధాన పార్టీలు

గ్రామాల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు ప్రధాన పార్టీల సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల వారీగా ఎంపిక చేసుకునేందుకు కసరత్తు జరుగుతుంది. రిజర్వేషన్లకు అనుగుణంగా జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో ఆయా పార్టీల మద్దతుదారులని ఎన్నికల బరిలో దించి అధిక సీట్లు సంపాదించాలని ఆలోచనలో ఉన్నారు. ఆరు గ్యారెంటీలను అమలులో మండల, గ్రామస్థాయి నాయకులు అసంతృప్తిగా ఉన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్, మద్దతుదారులనే సర్పంచ్ వార్డు సభ్యులను ఎన్నికల బరిలో దింపి అధిక మెజార్టీ సీట్లను కైవసం చేసుకోవాలని సమాలోచనలు చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లాలో అన్ని మండలాల్లో బీఆర్ఎస్ మద్దతు దారులను పోటీలో దింపి సీట్లను కైవసం చేసుకునేందుకు ఇప్పటికే మండల గ్రామస్థాయిలో ప్రణాలికలు చేస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన బీఆర్ఎస్ తమ మద్దతుదారులను అధిక సీట్లను కైవసం చేసుకునేందుకు గ్రామ మండల స్థాయిలో ప్రణాళికలను రూపొందిస్తుంది. ఆసిఫాబాద్, సిర్పూర్(టీ) అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన అధికార పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని ఎత్తుగడలు వేస్తోంది. రిజర్వేషన్ల అనుగుణంగానే ఎంపిక చేయాలని సమాలోచనలో ఉన్నారు. పదేండ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులు మళ్లీ స్థానిక సంస్థల గ్రామపంచాయతీలను కైవసం చేసుకోవాలనే ధీమలో ఉన్నారు. భారతీయ జనతా పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని 15 మండలాల్లో యువతను బరిలోనికి దింపే ఆలోచనలో ఉన్న ఏ మేరకు రిజర్వేషన్ క్యాటగిరికి కేటాయిస్తారో వేచి చూస్తున్నారు.

జనవరిలో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికి కరసత్తు

జనవరి మొదటి వారంలో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేసే పనిలో అధికార యంత్రాంగం ఉంది. ఇప్పటికే గ్రామాల వారీగా ఓటర్ల జాబితా వార్డుల వివరాలను తెలియజేశారు. రాజకీయ పార్టీల నాయకుల నుంచి అభ్యంతరాలు, సలహాలు, సూచనలు స్వీకరించారు. ఎన్నికల కోడ్ వచ్చిన వేంటనే నిర్వహించేలా అన్ని సిద్ధం చేసుకున్నారు.

పార్టీల వైఫల్యాలే ఆయుధంగా..

గ్రామ పంచాయతీలో తాజా మాజీ సర్పంచులు రిజర్వేషన్ అనుకూలిస్తే ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. జిల్లా, తెలంగాణ క్యాడర్ బలంగా ఉన్న బీఆర్ఎస్ క్యాడర్‌ను కాంగ్రెస్‌లో చేర్చుకుంది. కాంగ్రెస్ వైఫల్యాలే బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు కారణమవుతాయని బీఆర్ఎస్ నాయకులు ధీమాలో ఉన్నారు. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ గ్రామాలలోని నాయకులు వెళ్లి ఓటు అడిగితే ప్రజలు ప్రశ్నించే అవకాశం ఉందని ప్రతి పక్ష పార్టీలు భావిస్తున్నారు. ఏది ఏమైన స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. ఇక జిల్లాలోని 15 మండలాల్లో ఎక్కడ చూసినా రిజర్వేషన్లపైన పల్లెల్లో, టీ హోటళ్ల, పదిమంది పోగైన చోటల్లా స్థానిక ఎన్నికలపైనే చర్చలు జరుపుకుంటున్నారు. ఇక రిజర్వేషన్లు ఏ కేటగిరికి ఎంత శాతం కేటాయిస్తారోనని వేచి చూడక తప్పడం లేదు.



భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

విద్యార్థులు విద్యతో పాటు వివిధ సాంస్కృతిక, క్రీడా రంగాలలో రాణించాలని విద్యార్థి దశనే కీలకమైందని, గతంలో ఉన్నత శిఖరాలకు ఎదిగినటువంటి మహానుభావులను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎస్ఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, కరాటే కోచ్ సంతోష్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఆర్య ఆర్యవైశ్య భవనంలో మంచిర్యాల జిల్లా కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే, యోగ క్రీడల్లో ఎస్ఆర్ పాఠశాలకు చెందిన 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కరాటే పోటీలో 17 మంది విద్యార్థులకు బంగారు పథకాలు, ఏడుగురికి వెండి, ఎనిమిది మంది విద్యార్థులకు కాంస్యం పథకాలను సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో జరిగే కరాటే పోటీల్లో ఇలాంటి విజయాలు సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. పథకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది అభినందించారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

పూర్వ విద్యార్థుల మహా సమ్మేళనంను జయప్రదం చేయాలని ఆ సమ్మేళన కమిటీ సభ్యులు కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశుమందిర్‌లో కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. ఆసిఫాబాద్ సరస్వతి శిశుమందిర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఫిబ్రవరి 9 ఆదివారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో పాఠశాల ప్రారంభం నుండి 2023-24 బ్యాచ్ వరకు విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జయప్రదం చేసేందుకు పాఠశాలలో ఏర్పాటు చేసే పలు వ్యవస్థల ఏర్పాట్లపై చర్చించారు. అదేవిధంగా ఈ సమ్మేళనంలో పాల్గొనేందుకు 200 మంది పూర్వ విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నట్టు తెలిపారు. మహా సమ్మేళనం కమిటీకి గౌరవ అధ్యక్షులు సాయిని సంతోష్, అధ్యక్షులుగా గద్దెలపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా వాసుదేవన శైలేష్, ముత్యాల ప్రదీప్, కార్యదర్శిగా ఇరుకుల్ల శ్రీనాథ్, సహ కార్యదర్శిగా పోలంపల్లి రాజశేఖర్, పుల్లూరి సంతోష్, కల్లూరి సంతోష్, కోశాధికారిగా జంజీరాల సతీష్, ప్రచారకర్తగా కలకుంట్ల శ్రీధర్, సలహా సమితి కన్వీనర్‌గా కొడిపాక వేణుగోపాల్, నాగుల శ్రీనివాస్, మహిళా కమిటీ అధ్యక్షురాలిగా తాటిపల్లి జ్యోతిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. పూర్వ ఆచార్య కన్వీనర్‌గా చందావార్ బాలేశ్వర్ వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానాచార్యులు గుండేటి కోటేశ్వరరావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-రెబ్బెన



నూతన సంవత్సర వేడుకల్లో ప్రజలు, యువత పోలీసులు అందించే సూచనలు, జాగ్రత్తలు పాటించాలని ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 31 వేడుకలు శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జరుపుకోవాలన్నారు. రాత్రి 7 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తామని పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైయిండోవర్ చేస్తామన్నారు. పోలీసుల సూచనలు పాటించాలి, వేడుకలు నిర్వహించుకునే వారు ఇతరుల మనోభావాలు దెబ్బతియకుండా, ప్రమాదాలకు దూరంగా ఉంటూ నిర్వహించుకోవాలన్నారు. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే చర్యలుంటాయని, ఆర్కెస్ట్రా, డీజేలు, మైకులు ఉపయోగించడం, బాణసంచా నిషేధమన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సెపక్ తక్రాలో జిల్లాకు రజతం

నవతెలంగాణ-రెబ్బెన

తెలంగాణ రాష్ట్ర స్థాయి సీఎం కప్ పోటీల్లో సెపక్ తక్రా క్రిడలో జిల్లాకు రజత పథకం వచ్చింది. హన్మకొండ జిల్లా జవహర్‌లాల్ స్టేడియంలో 27 నుండి 29 వరకు తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా సీఎం కప్ పోటీలో జిల్లా రజత పథకం సాధించిందని తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సీఎం కప్ సెపక్ తక్రా క్రిడలో గోలేటికి చెందిన పురుషులు ఆర్. వెంకటేష్, ఎ.రాజేందర్, పి.రాజశేఖర్, కే.తిరుమలేష్, కె.రాజశేఖర్, సీహెచ్ శ్రీకాంత్ క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. వీరిని డీవైఎస్ఓ రమాదేవి, స్పోర్ట్స్ ఆఫీసర్ మీనారెడ్డి, అథ్లెటిక్స్ కోచ్ సాగర్, హన్మకొండ డీవైఎస్ఓ అశోక్ కుమార్, కోచ్ నరేందర్, తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసొయేషన్ జాయింట్ సెక్రటరీ ఆర్.నారాయణ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర సెపక్ తక్రా ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్, కె.భాస్కర్, ఆర్.రామకృష్టారెడ్డి, కె.మల్లేష్ అభినందనలు తెలిపారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్పీ



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేయాలనీ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో రైతులపై అటవీ అధికారుల తీరు మారాలన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల్లో రైతులు కొన్ని సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు. అటవీ అధికారులొచ్చి పోడు రైతులను వ్యవసాయం చేయకుండా చేయడం బాధాకరమని అధికారులు తీరు మార్చుకోవాలన్నారు. గతంలో రెవెన్యూ శాఖ ఇచ్చిన పట్టాలున్న ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్కులు తెమ్మని బెదిరింపులకు గురి చేయడం సరికాదన్నారు. గిరిజన గ్రామాలకు నియోజకవర్గంలో రోడ్డు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని, రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. మారుమూల ప్రాంతాల రోడ్లకు అటవీ అనుమతుల పేరిట జాప్యం చేస్తున్నారని, అటవీ అనుమతులు తీసుకువచ్చి పూర్తి చేయాలన్నారు. టైగర్ కారిడార్ పేరుతో ఆదివాసీ గిరిజన గూడాల్లో ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు. వన్యప్రాణ్ల సంరక్షణకు తమ పార్టీ వ్యతిరేకం కాదని, కానీ రైతులు, ఆదివాసులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ, కేజీబీవీ పాఠశాలలో సీఆర్టీలు, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగస్తులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆయా పాఠశాలల్లో విద్యార్థుల చదువులు ఆటకెక్కుతున్నాయన్నారు. వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. రుణమాఫీ, రైతు భరోసాలను 100 శాతం అందరికీ అందేలా చూడాలన్నారు. అనంతరం మురళి కూడా గ్రామంలో బీమా కోరేగావ్ విజయ్ దివస్ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ రాంప్రసాద్, కోఆర్డినేటర్ సలీం, నియోజకవర్గ యూత్ కన్వీనర్ రాజు, మండల అధ్యక్షుడు బిట్టు శ్రీనివాస్, యూత్ కన్వీనర్ మహేష్, బీఆర్ఎస్ నాయకులు వరలక్ష్మి, కమల, లావణ్య, గోపాల్, సతీష్ పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలి

- కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం



నవతెలంగాణ-చింతలమానేపల్లి

పెండింగ్ కేసులను త్వరతగతిన పరిష్కరించాలని కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా ఆదివారం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్‌కు వచ్చిన డీఎస్పీకి పోలీసులు గౌరవ వందనం సమర్పించి స్వాగతం పలికారు. పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడిన వాహనాల వివరాలు, సిబ్బందితో వారికి కేటాయించన విధులు అడిగి తెలుసుకున్నారు. సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సీసీటీఎన్ఎస్‌లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్షించి కారణాలు తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్‌లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు తదితర విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరన్నారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.

ప్రజా హితం కోసమే పోలీసులు : ఎస్పీ



నవతెలంగాణ-తిర్యాణీ

ప్రజా హితం కోసమే పోలీసులున్నారని ఎస్పీ డీవీ. శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని మంగీ గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా తిర్యాణీ పోలీసులు ఆధ్వర్యంలో మెడిలైఫ్ ఆస్పత్రి వారి సహకారంతో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికీ అదనపు ఎస్పీ ప్రభాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు, యువతకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజల సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికీ కృషి చేస్తామన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను సైతం నిర్వహిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల చదువు, అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను ఏర్పాటు చేసిందని, వాటిని సద్వినియోగం చేసుకొని ముందుకెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరూ విద్యావంతులైనప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారన్నారు. చదువుకున్న నిరుద్యోగ యువతకు ఆయా ప్రయివేటు రంగాల్లో ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ఉన్నత విద్యా చదవలేని నిరుపేద విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని, దేశభవిషత్తు నేటి యువతపై ఆధారపడి ఉందన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా యువత క్రీడల వైపు మొగ్గు చూపాలనే ఉద్దేశంతో క్రీడా సామాగ్రిని అందించడం జరిగిందన్నారు. గంజాయిని సాగు చేసిన క్రయవిక్రయాలు జరిపిన,సేవించి పట్టుబడిన ఉపేక్షించేది లేదని కఠిన శిక్షలుంటాయని హెచ్చరించారు. ఆదివాసులతో సత్సంబందాలు కలుపుకోవడానికే అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే భీంపూర్ నుండి మంగీ, మంగీ నుండి గుండాల వరకు అలాగే కౌఠగాం, కెరగూడ, గోపెర తదితర గ్రామాల్లోని రోడ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్మాణాలు చేపట్టడానికి కృషి చేస్తామన్నారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ కరుణాకర్, రెబ్బెన సీఐ బుద్ధె స్వామి, అనిల్ యువ సైన్యం ఫౌండేషన్ అధ్యక్షుడు జవ్వాజి అనిల్ గౌడ్, తిర్యాణీ, రెబ్బెన ఎస్ఐలు వేణుమాధవ్ గౌడ్, చంద్రశేఖర్, మెడిలైఫ్ ఆస్పత్రి వైద్యులు కుమారస్వామి, శ్రీధర్, వినయ్, ప్రసన్న, శ్రేయ, రఘు, రోజిత, మార్కెటింగ్ మేనేజర్ శంకర్, ఆయా గ్రామాల గిరిజనులు, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పోలీసులు పాల్గొన్నారు.

ఘనంగా సల్ల మల్లన్న కళ్యాణోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తుంపల్లి రహదారిలో గల యాదవుల ఆరాధ్య దైవం సల్ల మల్లన్న కళ్యాణోత్సవ వేడుకలు ఘనంగా ముగిశాయి. షష్టి బోనాలు చివరి రోజు ఆదివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం 8:30 గంటలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అభిషేకంతో ప్రారంభమైన కార్యక్రమాలు సంకు బియ్యం, లగ్న పట్నం, కళ్యాణోత్సవం, అన్నదానంతో ముగిసాయి. వేడుకలకు బీజేపీ నాయకులు, మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వరావు భక్తులతో కలసి పూజలు చేశారు. షష్టి బోనాల చివరి వారం కావడంతో భక్తులు బోనాలను సమర్పించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఒగ్గు కథలను చెప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం పనులు చేపడుతామన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ అరిగేల మల్లికార్జున్, మాజీ వైస్ ఎంపీపీ సుంకరి మంగ పెంటయ్య, నాయకులు ప్రసాద్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వేసవి ప్రణాళిక నేపథ్యంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల బిగింపు పనులు కొనసాగుతున్న నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆసిఫాబాద్ ఏఈ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ జిల్లా జైలు వెనుక ప్రాంతంతో పాటు ఎస్సీ కాలనీ పోచమ్మ కాలనీలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని గమని వినియోగదారులు సహకరించాలన్నారు.

ఉచిత కుట్టు మిషన్ సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని మైనారిటీలకు ఇందిర మహిళ శక్తి పథకం ద్వారా అందిస్తున్న ఉచిత కుట్టుమిషన్లను సద్వినియోగం చేసుకోవాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు ఎండీ ఆసిఫ్ తెలిపారు. మైనార్టీ మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత కుట్టుమిషన్లు అందిస్తుందని మైనార్టీ మహిళలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్న తరువాత ఓ కాపీని మైనార్టీ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
సోమవారం | డిసెంబర్ 30, 2024 | www.navatelangana.com

అగ్ని ప్రమాద బాధితురాలికి చేయూత

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని దేవాపూర్ అచ్చుతరావు గూడెంలో ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయి సర్వస్వం కోల్పోయిన బాధితురాలు ఆత్రం సత్యవతికి పలువురు తమ వంతుగా చేయూతనందించారు. మెస్రం రంజిత్ తన పుట్టిన రోజు సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా తన వంతుగా రూ.25 కిలోల బియ్యం, దుప్పట్లు, చీరలు, వంట పాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో మెస్రం రాధ, జనార్ధన్, కుమరం సోంబాయ్, టేకం ఇంద్రబాయ్, కుమరం జనార్ధన్, కుమారం కమల, యూత్ కమిటీ సభ్యులు కోవ రాకీ, కోవ కృష్ణ, సోను, విశ్వాస్ పాల్గొన్నారు. దీంతో పాటు కాసిపేట మండలంలోని కొండాపూర్కు చెందిన ఎంబడీ కిషన్ తన వంతుగా అగ్ని ప్రమాద బాధితుల ఆత్రం సత్యవతికి నిత్యావసర సరుకులు, బట్టలు అందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఎంబడి పద్మ, కార్తీక్‌లతో పాటు స్థానిక నాయకులు మెరుగు శంకరయ్య, కొమ్ముల బాపు, బాపు రావు, జనార్దన్, కమల, నానాజీ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

నవతెలంగాణ జన్నారం



నేరాల నియంత్రణకు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జన్నారం ఎస్ఐ రాజ వర్ధన్ కోరారు. ఆదివారం ఇంధన్‌పల్లిలో దుకాణదారులకు, ఆటో డ్రైవర్లకు, ప్రజలకు సీసీ కెమెరాల ఉపయోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో వీపీఓ శ్రీనివాస్, దుకాణదారులు, డ్రైవర్లు ఉన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-నస్పూర్



మందమర్రిలో..

మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణ కాలనీలో జిల్లా కార్యవర్గ సభ్యులు కారుకూరి నగేష్ అధ్యక్షతన సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేని శంకర్, జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి హాజరయ్యారు. ముందుగా కార్యాలయం ఎదుట జెండను జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఆవిష్కరించగా, 4వ వార్డ్‌లో గల సీపీఐ జిల్లా సమితి సభ్యులు చిలుక రామచందర్‌లు జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో బ్రిటిష్ సామ్రాజ్య వాదుల బానిస సంకెళ్ల నుంచి ప్రజల విముక్తి కోసం అంటరానితనానికి, కట్టు బానిసత్వానికి వ్యతిరేకంగా, సమ సమాజ స్థాపన కోసం నాడు భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని, నేటికీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలో అడుగెడుతుందన్నారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భం నుండి నేటి వరకు ఎన్నో ఉడుదుడుకులు ఆటుపోట్లు నిర్బంధాలు రాజ్యహింసలు ఎదుర్కొని దృఢంగా ప్రజల పక్షాన నిలబడి, పార్టీ కార్మిక, కర్షక, విద్యార్థి, యువజన మహిళల ప్రశ్నించే గొంతుకగా నాటి నుండి నేటి వరకు ఎన్నో ప్రజా ఉద్యమాలను నిర్మించిందన్నారు. ఆ క్రమంలోనే తెలంగాణలో సాయుధ పోరాటం దున్నేవానికి భూమి కావాలని నిజాం నవాబ్, దేశ్ముఖ్‌ల చరల నుండి తెలంగాణా విముక్తి పోరాటాం కొనసాగించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు మోత్కూరీ కొమురయ్య, గునిగంటి నర్సింగరావు, 3వ వార్డ్ కార్యదర్శి తోట మహేష్, మండల కార్యవర్గ సభ్యులు ఆడెపు మల్లికార్జున్, కొత్తపల్లి మహేష్, నర్సింగ్ పాల్గొన్నారు.



నస్పూర్‌లో..



మందమర్రిలో..

మందమర్రి : సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గ రాజు పార్టీ జెంటాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భీమ నాధుని సుదర్శన్, ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు శైలేంద్ర సత్యనారాయణ మాట్లాడుతూ కాన్పూర్‌లో 1925 డిసెంబర్ 26 న పార్టీ ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు నిరంతరం పేదల హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. దున్నే వానికే భూమి దక్కాలనే లక్ష్యంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని గుర్తు చేశారు. భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు కొనసాగించారని, త్యాగాలు పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ ఒక్కటే అని అన్నారు. దేశంలో పేదరికం ఉన్నంత వరకు కమ్యూనిస్టు పార్టీ వారికి అండగా పోరాడుతూనే ఉంటుందన్నారు. దేశంలో అవినీతి పెరిగిపోయిందని దీనిని రూపుమాపాలంటే దేశంలో ఉన్న 30 శాతం యువత ముందుకు వచ్చి కమ్యూనిస్టు పార్టీలో చేరాలని కోరారు. భూస్వాములకు వ్యతిరేకంగా అమరజీవి విటి అబ్రహం నాయకత్వంలో పోరాటం చేసి భూస్వాముల భూములను పేదలకు ఇప్పించిన ఘనత సీపీఐకే దక్కుతుందన్నారు. అనంతరం 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేకును కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ట్రేడ్ యూనియన్ నాయకులు బండారి రాజేశం, ప్రేమ్ లాల్, వెల్డి ప్రభాకర్, పెద్దపెల్లి బానయ్య, ఎండీ రసూల్, ఆంటోనీ, దినేష్, జి సుదర్శన్ రెడ్డి, ఎగ్గేటి రాజేశ్వరరావు, రాజేష్ కుమార్ యాదవ్, ఊరకొండ శ్రీకాంత్, అజయ్, టేకుమట్ల తిరుపతి, సీహెచ్చ్ శర్మ, కన్నం వేణు, జువాజి శ్రీనివాస్, పి కుమార్, మహిళా నాయకురాళు బొల్లం పూర్ణిమ, బియ్యాల పద్మ, ఎలిగేటి వజ్ర పాల్గొన్నారు.

కొత్త ఏడాది ఉన్నతాధికారుల ఉద్యోగ విరణ



నవతెలంగాణ-జైపూర్

కోలిండియా(సీఐఎల్) ఇతర అనుబంధ కంపెనీలకు చెందిన పలువురు ఉన్నతాధికారులు 2025 సంవత్సరంలో ఉద్యోగ విరమణ పొందనున్నారు. కొత్త సంవత్సరం జనవరి 31న సౌత్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ సీఎండీ డాక్టర్ ప్రేమ్‌సాగర్ మిశ్రా ఉద్యోగ విరమణ పొందనున్నట్లు తెలుస్తోంది. సీఎండీ డాక్టర్ మిశ్రా పదవీ కాలం 2023 ఆగస్టు 19తో ముగిసినప్పటికీ 2025 జనవరి 31 నాటికి పదవీ కాలం పొడిగించారు. అనంతరం కోలిండియా డైరెక్టర్ (బిజినెస్ డెవలప్‌మెంట్) దేబాశిష్ నందా 2025 మే 31న పదవీ విరమణ పొందనున్నారు. ఇదే రోజున ఎన్‌సీఎల్ డైరెక్టర్(టెక్నికల్) జితేంద్ర మాలిక్ పదవీ విరమణ చేయనున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా వెస్టన్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్(డబ్ల్యుసీఎల్) డైరెక్టర్(టెక్నికల్) అనిల్ కుమార్ సింగ్ 2025 జూలై 31న పదవీ విరమణ పొందుతున్నారు. 2025 ఆగస్టు 31తో బీసీసీఎల్ సీఎండీ సమీరన్ దత్తాతో పాటు డైరెక్టర్(ఫైనాన్స్) రాకేష్ కుమార్ సహాయ్ పదవీ కాలం ముగుస్తోంది. ఆగస్టు 31తో ఈ ఇద్దరు అధికారులు కూడా పదవీ విరమణ పొందుతున్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ 30న డైరెక్టర్ (టెక్నికల్, ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జుగల్ కుమార్ బోరా, కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ మహానది, 2025 అక్టోబర్ 31న కోలిండియా లిమిటెడ్ చైర్మన్ పీఎం ప్రసాద్, సీఎంపీడీఐఎల్ సీఎండీ మనోజ్ కుమార్ కూడా అక్టోబర్ 31తో వారి పదవీ కాలం ముగుస్తున్నట్లు తెలుస్తోంది. కొత్త సంవత్సరంలో అత్యున్నత పదవుల్లో కొనసాగిన కోలిండియాతో పాటు అనుబంధ సంస్థలకు చెందిన వారు పదవీ విరమణ పొందనున్నారు.

ఏఐడీఆర్ఎం-2 మహాసభలను విజయవంతం చేయండి



నవతెలంగాణ-నస్పూర్

జనవరి 5,6,7 తేదీలలో హైదరాబాద్‌లో జరిగే అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (ఏఐడీఆర్ఎం) 2వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని నర్సయ్య భవన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌తో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళితులకు ఆర్థిక రాజకీయ సామాజిక హక్కుల పరిరక్షణ సామాజిక న్యాయం కొరకు, కుల వివక్షత కుల నిర్మూలనకు పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని, దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధుల దారి మళ్లించకుండా స్వయం ఉపాధి పథకాలు అమలు చేయాలని కోరుతూ, దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు చేసేందుకు భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తున్నట్టు వివరించారు. దేశవ్యాప్తంగా నిర్మాణ ప్రతిష్టను పెంపొందించుకోవడానికి మహాసభ లు తోడ్పడతాయన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర నాయకులు ముస్కే సమ్మయ్య, కె వీరభద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అక్బర్ అలీ, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కె బాజీ సైదా, నాయకులు నాగభూషణం, సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, డీహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, జిల్లా ఉపాధ్యక్షులు మారపల్లి రవి, నాయకులు గునిగంటి నర్సింగరావు, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, మహిళా నాయకురాలు సరోజ, శైలజ, ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు మొగిలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ మీడియా ఇన్‌చార్జిగా రాజ్‌కుమార్



నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) మీడియా ఇన్‌చార్జిగా ఆర్కే-7 గనికి చెందిన జాడి రాజకుమార్‌ను నియమిస్తున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారామయ్య తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌తో కలిసి మీడియా లోగోను ఏఐటీయూసీ కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. అలాగే ఆర్కే న్యూటెక్ రవీందర్, ఆర్కే-5 నాగరాజు, ఆర్కే-6 నగేష్ , ఎస్ఆర్పి-3 ఆడేపు సురేష్, ఎస్ఆర్పి-1 రాజు, ఐకే-1ఏ జయసూర్య ఎస్ఆర్పి ఓసీ అమీర్ పాషా, రాజశేఖర్‌లను ఆయా గనులకు మీడియా కార్యదర్శులుగా నియమించారు. అనంతరం సీతారామయ్య మాట్లాడుతూ ఏఐటీయూసీని బలోపేతం చేయడానికి ఈ మీడియా వింగ్ తోడ్పడుతుందని, భవిష్యత్తులో మీడియా వింగ్‌ని అన్ని డివిజన్‌లలో త్వరలో పూర్తిస్థాయిలో విస్తృత పరిచి సేవలను కార్మికులకు, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కందికట్ల వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య, అక్బర్ ఆలీ, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే బాజీ సైదా, అసిస్టెంట్ కార్యదర్శి మోత్కూరి కొమరయ్య, బెల్లంపల్లి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం రీజియన్ అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్ పాల్గొన్నారు.

అర్హులైన సింగరేణి రిటైర్డ్ కార్మికులకు తెల్లరేషన్ కార్డులు

- కనీస వేతనాల అడ్వైజరీ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్

నవతెలంగాణ-జైపూర్



సింగరేణి సంస్థ ద్వార పదవీ విరమణ పొందిన కార్మికుల్లో అర్హులైన వారికి తెల్లరేషన్ కార్డు పంపిణీకి కృషి చేస్తానని కనీస వేతనాల అడ్వైజరీ బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ హామీ ఇచ్చారు. బొగ్గు కార్మికులు అతి తక్కువ పెన్షన్‌తో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించి ప్రభుత్వ పరంగా తెల్లరేషన్ కార్డుల పంపిణీకి కృషి చేయాలని కోరుతూ రిటైర్డ్ డైరెక్టర్ దత్తాత్రేయులు, రిటైర్డ్ కార్మికుడు బాబురావు ఇటీవల హైదరాబాద్‌లో జనక్ ప్రసాద్‌ను కలిసి వినతీ పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుల పంపిణీ విషయమై క్యాబినేట్ సమావేశం కానున్నందున సంబంధిత క్యాబినేట్ మంత్రులతో కలిసి షరతులు లేకుండా రిటైర్డ్ కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు పంపిణీ చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కాగా సింగరేణి సంస్థలో 30 నుండి 40 సంవత్సరాలు పని చేసి సంస్థ అభివృద్ధికి కృషి చేసిన కార్మికులు పదవీ విరమణ పొంది చాలీ చాలని పెన్షన్‌తో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతీ పత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా చమురు సంస్థల్లో రిటైర్డ్ ఉద్యోగులకు నగదు చెల్లించే పథకాన్ని అమలు చేస్తుండగా అదేవిదంగా సింగరేణిలో కూడా ఉద్యోగుల ఆర్థికంగా తోడ్పాటు అందించే విధంగా అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఆసరా పెన్షన్ రూ.2,016 కాగా ఈ మొత్తాన్ని రెట్టింపు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం పంపిణీ చేస్తున్న రూ.2 వేలతో పోల్చితే సింగరేణి సంస్థ ద్వార రూ.1,000 తక్కువగా పెన్షన్ పొందుతున్న వారు 90 శాతం మంది ఉన్నారని తెలిపారు. సింగరేణి సంస్థ ఏటకేటా లక్షల కోట్లు లాభాలు అర్జిస్తుండగా కార్మికులకు పెన్షన్ పెంచకపోవడం బాధాకరమని ఈ విషయంలో సంస్థ సానుకూలంగా స్పందించాలని కోరారు. అదేవిధంగా సింగరేణి రిటైర్డ్ కార్మికులకు లాభాల వాటలో 10 శాతం చెల్లించి ఆదుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పాటు యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన జనక్ ప్రసాద్ రాష్ట్ర మంత్రులతో మాట్లాడి క్యాబినేట్ మీటింగ్‌లో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

వినోద్ మిశ్రాకి ఘన నివాళి

నవతెలంగాణ-జన్నారం

సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి అమరుడు వినోద్ మిశ్రా 26వ వర్ధంతి సభను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి కనకారపు లక్ష్మీకాంతం మాట్లాడుతూ వినోద్ మిశ్రా కి విప్లవ జోహార్లు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజలకు సేవ చేసిన నాయకులు వినోద్ మిశ్రా అని కొనియాడారు. వినోద్ మిశ్రా చూపిన బాటలో పార్టీ శ్రేణులు ప్రజలు నడవాలని సూచించారు. ఈ దేశంలో కష్టజీవులకు శ్రమ చేసిన శ్రమకు ఫలితం రావాలని ప్రజలు రోజువారి ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. మండల ప్రాంతంలోని పోడు చేసుకుంటున్న రైతాంగం అనేక సంవత్సరాలు నుండి పంటలు పండించుకున్నప్పటికీ వాళ్లకు ప్రభుత్వం పట్టా పాస్బుక్కులు ఇవ్వలేదని వెంటనే పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అలాగే పేదలకు కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రజల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు శనిగరపు వెంకటేష్, బొమ్మిడిలక్ష్మి, రవి, లక్ష్మి శారద పాల్గొన్నారు.



పట్టభద్రులకు అందుబాటులో ఉంటా

- పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి



నవతెలంగాణ-మంచిర్యాల

రాబోయే రోజుల్లో అన్ని వర్గాల పట్టభద్రులకు అందుబాటులో ఉండి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ రూపకల్పనలో తన వంతుగా కృషి చేస్తానని పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మంచిర్యాల పట్టణంలో జిల్లా స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ నుంచి మంచిర్యాల వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. సీసీసీ కార్నర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. మంచిర్యాలలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి ప్రయివేటు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు బ్యాంకు ఉద్యోగులు ఇన్సూరెన్స్ ఉద్యోగులు మెడికల్ రిప్రజెంటివ్స్, మైన్స్‌లో పని చేసే పట్టభద్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీటెక్, ఎంటెక్ చదువుకున్న 70 శాతం మంది యువత సింగరేణి మైన్స్‌లో పనిచేస్తున్నట్టు తన దృష్టికి వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలును తూచా తప్పకుండా అమలు చేస్తానని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 50 వేల ఉద్యోగాలు ఇచ్చిందని, ఈ ప్రక్రియ ఆరంభ శూరత్వం కాకుండా మిగతా నాలుగు సంవత్సరాలు కూడా అదే విధంగా ఉద్యోగ రూపకల్పనలో ముందుండాలని ఆకాంక్షించారు. నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు వెల్లడించారు. ప్రయివేటు జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ఇప్పించేందుకు తన వంతుగా కృషి చేస్తానని, యాజమాన్యాలు మూడోసారి సమ్మె చేయడానికి పావులు కదుపుతున్నారని అన్నారు. గత 15 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు ఉద్యోగ భద్రతతో కూడిన (మినిమం పే స్కేల్) అమలుతో పాటు వారి ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ చేయాలని సమ్మె చేస్తున్నారని, ఉట్నూర్‌లో ఐటీడీఏ ఉద్యోగులు సమ్మె చేస్తున్నారని ప్రభుత్వం స్పందించి ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సమ్మెలు మంచి పరిణామం కాదని, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని కస్తూర్బా టీచర్లు సమ్మె విరమించి విధుల్లో హాజరయ్యే విధంగా హామీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను బలోపేతం చేసేందుకు కషి చేస్తానని అన్నారు. అన్ని గ్రంధాలయాలు మౌలిక సదుపాయాలతో పాటు ప్రభుత్వ పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కషి చేస్తారని అన్నారు.బీసీ,ఎస్సీ, ఎస్టీ స్టడీ సర్కిల్లో ఫుల్ టైం ఎంప్లాయిస్, ట్రైనర్స్ ను నియమించి నిరంతరం ట్రైనింగ్ ఇచ్చే విధంగా కషి చేయాలని అన్నారు.వీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో 450 మంది బిఈడి పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతి,యువకులకు టెట్ కోచింగ్ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే పట్టణ భద్రుల ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కార్యకర్త తండ్రి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని కవ్వాల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త శాకీర్ అలీ తండ్రి అంత్యక్రియల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొన్నారు. శాకీర్ అలీ తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం కవ్వాల్ గ్రామానికి వచ్చి శాకీర్ అలీ తండ్రి భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. శాకీర్‌కు మనోధైర్యాన్ని ఇచ్చి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
సోమవారం | డిసెంబర్ 30, 2024 | www.navatelangana.com

వధూవరుల పరిచయ వేదిక పోస్టర్ విడుదల

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఫిబ్రవరి 19న ఆదిలాబాద్‌లో నిర్వహించే ఆర్యవైశ్య నూతన వధూవరుల పరిచయ వేదిక పోస్టర్‌ను జిల్లా కేంద్రంలోని వాసవి ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రావుల శంకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన వధూవరుల పరిచయ వేదికను జిల్లాలోని ఆర్యవైశ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంధం శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ నాయకులు గుండా వెంకన్న, తాటిపల్లి దిలీప్, తాటిపల్లి అశోక్, అనార్థం తిరుపతి, మురళీధర్, కాసం మధుకర్, గంధం వినోద్ నాయకులు పాల్గొన్నారు.

జంగుబాయి ఉత్సవాల పోస్టర్ల విడుదల

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలోని కెరమెరి మండలం కోట పరంధోలీలో జనవరి 13న నిర్వహించే జంగుబాయి ఉత్సవాల పోస్టర్‌ను ఎమ్మెల్యే కోవలక్ష్మి నిర్వాహకులతో కలిసి తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసుల దైవమైన జంగుబాయి ఉత్సవ వేడుకలకు తన వంతు సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ఆలయం వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోనున్నట్టు వివరించారు. జిల్లాలోని ఆదివాసులు పెద్ద ఎత్తున హాజరై వేడుకలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకురాలు మర్సుకోల సరస్వతి, దేవస్థానం చైర్మన్ శ్యామ్ రావు, నాయకులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

నూతనంగా ఏర్పడిన ఆసిఫాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ కోరారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ నూతనంగా మున్సిపాలిటీగా ఆవిర్భవించిందని మౌలిక వసతులు కల్పన కోసం అవసరమైన నిధులు మంజూరు చేయాలన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంగా ఆవిర్భవించినప్పటికీ రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కేంద్రంలో రహదారులు డ్రైనేజీల అభివృద్ధితో పాటు వివిధ రకాల అభివృద్ధి పనులు చేయడానికి తమ ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. ఇదే విషయం మంత్రితో ప్రస్తావించగా సానుకూలంగా స్పందించినట్లు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఆర్టీల సమ్మెకు జిల్లా సంఘాల మద్దతు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలని గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న సీఆర్టీలు ఉట్నూర్ కేంద్రంగా చేస్తున్న నిరసన దీక్షకు టీఎస్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా సీఆర్టీలు గిరిజన సంక్షేమ శాఖలో ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నారని, వెంటనే వారి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారికి మద్దతుగా నిలుస్తామని తెలిపారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ పీజీ హెచ్ఎంల సంఘం ఆధ్వర్యంలో మూడోసారి రూ.10,000 ఆర్థిక సియం అందజేశారు. కార్యక్రమంలో టీడబ్ల్యూటీయూ జిల్లా కార్యదర్శి మడావి గోపాల్, కోశాధికారి కుడిమెత అనంత్, భోగారపు శంకర్, పీజీహెచ్ఎం సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి నైతం కృష్ణరావ్ పాల్గొన్నారు.

గోశాల అభివృద్ధికి కృషి



నవతెలంగాణ-నార్నూర్

అందరి సహకారంతో గోశాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేద్దామని మాజీ సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బానోత్ గజానంద్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గోశాల అభివృద్ధి విధి విధానాల కొరకు సమావేశం నిర్వహించారు. గోమాతల రక్షణ కొరకు ప్రత్యేక చర్యలు తీసుకుందామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు జ్ఞానోబా పుష్కర్, బంజారా సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, జేఏసీ మాజీ చైర్మెన్ రాథోడ్ ఉత్తమ్, పంచాయతీ రాజ్ డీఈ ధర్మేందర్, ఎంపీటీసీ రాథోడ్ రమేష్, మాజీ సర్పంచ్ రాథోడ్ సావిందర్, గజానంద్, కోటగిరి విశాల్ ఉన్నారు.

ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలు నిలిపివేయాలి

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని నెహ్రూనగర్ గ్రామంలో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా నిజామాబాద్‌కు చెందిన అబ్దుల్ రెహమాన్ కుమారులు నెహ్రూనగర్ గ్రామపంచాయతీకి చెందిన జానకంపేట్ శివారు ప్రాంతంలోని సర్వే నెంబర్ 482/4 గల ఒక ఎకరా మూడు గుంటల స్థలంలో అక్రమ కట్టడాన్ని ఆపాలంటూ నెహ్రూనగర్ గ్రామానికి చెందిన అక్బర్ హుస్సేన్ అనే వ్యక్తి శనివారం ఎడపల్లి డిప్యూటీ తహసీల్దార్ అనూషకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అక్బర్ హుస్సేన్ మాట్లాడుతూ.. సదరు స్థలం ప్రస్తుతం హైకోర్టులో పెండింగ్‌లో ఉందని, ఇంతకుముందు బోధన్ కోర్టు ద్వారా ఈ స్థలం నెహ్రూనగర్ గ్రామపంచాయతీకి చెందినదిగా ఉత్తర్వులు వెలువడి ఉన్నాయని కోర్టు ఉత్తర్వులను బేఖాతర్ చేస్తూ నెహ్రూనగర్ గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ స్థలంలో ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా నిజామాబాద్‌కు చెందిన అబ్దుల్ రెహమాన్ కుమారులు అక్రమంగా కట్టడాన్ని స్థలాన్ని ఎడపల్లి తహసీల్దార్ సందర్శించి పరిశీలించిన అనంతరం చర్యలు చేపట్టి అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని మహమ్మద్ హుస్సేన్ కోరారు.

ఆర్థిక సాయం చేసి ఆదుకోండి

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణంలోని 16వ వార్డుకు చెందిన మల్లెపూల అభిరామ్ మెడపై గడ్డ కావడం వల్ల నిజామాబాద్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. వైద్య ఖర్చుల నిమిత్తం రూ.60,000 అవుతుందని బాలుడి తల్లి సరోజ, తండ్రి మల్లెపూల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక సహాయం చేసే వాళ్ళు ఉంటే 9346131816 ఈ నెంబర్‌కు ఫోన్ పే లేదా గూగుల్ పే చేయాలని, పిల్లాడి ఆరోగ్యం విషయంలో తమకు అండగా ఉండాలని కోరుతున్నారు.

నాయి బ్రాహ్మణులకు విద్యుత్ శాఖ నోటీసులు

- సబ్సిడీపై లబ్ధిదారుల్లో ఆందోళన
- ప్రభుత్వం పట్టించుకోవాలని వేడుకలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుల వృత్తులను ఆదుకునేలా సబ్సిడిపై విద్యుత్‌ను అందించింది. ఇందులో భాగంగా నాయి బ్రాహ్మణులు, రజకులు తమ వృత్తిదారులు ఉపయోగించే విద్యుత్‌కు సబ్సిడీ ప్రకటించింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తున్న తాజాగా జిల్లాలోని పలువురు నాయి బ్రాహ్మణులకు విద్యుత్ శాఖ బిల్లులు చెల్లించాలని నోటీసులు జారీ చేయడంతో పాటు చెల్లించకుంటే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని చెప్పడంతో నాయి బ్రాహ్మణులు ఆయోమయంలో పడ్డారు. అయితే విద్యుత్ అధికారులు మాత్రం సబ్సిడి కొనసాగుతుందని, 250 యూనిట్ల కంటే ఎక్కువ వినియోగించిన వాటికే నోటీసులు ఇచ్చామని చెబుతుండడంతో వారిలో ఆందోళన నెలకొంది.

జిల్లాలో ఇది పరిస్థితి

ప్రభుత్వం ఇస్తున్న విద్యుత్ సబ్సిడీ కోసం జిల్లాలో సుమారుగా 552కు పైగా మంది నాయి బ్రాహ్మణులు, 717కు పైగా మంది రజకులు గతంలో దరఖాస్తు చేసుకున్నారు. వీరికి 250 యూనిట్ల వరకు ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీ ఇస్తుంది. దీంతో వారి జీవనం కొనసాగుతుంది.

విద్యుత్ శాఖ నోటీసుల జారీ



తమకు విద్యుత్ సబ్సిడీ వస్తుందని భావిస్తున్న నాయి బ్రాహ్మణులకు విద్యుత్ శాఖ ప్రస్తుత నెలలో పెద్ద షాక్ ఇచ్చింది. పెండింగ్ బిల్ చెల్లించకుంటే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామంటూ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయంలో వీరికి ఎలాంటి ఇబ్బందులు రాలేదు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ హయంలో వీరికి అధికారులు బిల్లులు చెల్లించాలని చెబుతుండడంతో ఏమి చేయలో తోచని స్థితిలో వారు ఉన్నారు.

సబ్సిడీపై లబ్ధిదారుల్లో ఆందోళన

కుల వృత్తులను ఆదుకునేల గత ప్రభుత్వం ఉచితంగా 250 యూనిట్ల కరెంట్‌ను అందించింది. తమకు సబ్సిడీ వస్తుందని భావించిన నాయి బ్రాహ్మణ రజక లబ్దిదారుల్లో ప్రస్తుతం ఆందోళన నెలకొంది. ఒకేసారి విద్యుత్ శాఖ అధికారులు వచ్చి తమకు సమయం ఇవ్వకుండా కనెక్షన్ తొలగిస్తామని హెచ్చరికలు చేయడంతో ఏమవుతుందోనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సబ్సిడీ పోను మిగిలిన మొత్తానికి నోటీసులు

శేషారావు, విద్యుత్ శాఖ ఈఈ



ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీ కొనసాగిస్తుంది. అయితే 250 యూనిట్ల వరకు మాత్రమే సబ్సిడీ ఇవ్వడం జరుగుతుంది. ఆపైన వాడుకున్న మొత్తాన్ని వినియోగదారుడు చెల్లించాలి. అలా వాడుకున్న మొత్తాన్ని చెల్లించని వినియోగదారులకు మాత్రమే నోటీసులు ఇస్తున్నాం. వినియోగదారులు కూడా తమకు సహకరించి, పెండింగ్ మొత్తాలను చెల్లించాలి.

ప్రభుత్వం పట్టించుకోవాలి

సందీప్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు

విద్యుత్ శాఖ అధికారులు కొంతమందికి నోటీసులు ఇచ్చారు. కార్పొరేషన్ నుండి నిధులు రావడం లేదని అధికారులు చెబుతున్నారు. ఇదే విషయంపై కార్పొరేషన్ పెద్దలను కలవడానికి నిర్ణయించుకున్నాం. ప్రభుత్వం పట్టించుకుని తమ సమస్య పరిష్కరించాలి.

కొనసాగుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

నవతెలంగాణ-ఆసిఫాబాద్

తమ సర్వీస్ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేస్తున్న నిరసన దీక్ష 20వ రోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు శృతికా మాట్లాడుతూ తమ సమ్మె 20వ రోజుకు చేరిన డిమాండ్‌లను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. సమ్మె ప్రభావంతో రాష్ట్రం అంతా విద్యా వ్యవస్థ రిపోర్టు, కేజీబీవీ అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో కొన్ని రోజులుగా విద్యార్థులకు బోధన అందటం లేదని, ఎమ్మార్సీలలో ఎంఐఎస్‌లు, సీసీఓలు మెసెంజర్లు సమ్మెలో పాల్గొనడంతో రాష్ట్రం అంతటా ఎమ్మార్సీలు, సీఆర్సీలు మూతబడి ఉన్నాయన్నారు. వెంటనే ప్రభుత్వ పెద్దలు స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. 20 రోజు సమ్మెకు జూనియర్ లెక్చరర్ల సంఘం నాయకులు సునీల్, చంద్రయ్యతో పాటు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డ్ గ్రహీత సుందిళ్ల రమేష్ మద్దతు తెలిపారు.



కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా ప్రధాన కార్యదర్శి తుకారం, సంఘం జిల్లా కోశాధికారి నగేష్, మీడియా ప్రతినిధి గేడేకార్ సంతోష్, దుర్గం సందీప్, అన్నపూర్ణ చైతన్య, కేజీబీవీ ప్రత్యేకాధికారి కవిత, ఎంఐఎస్ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, రాజేష్, రాజకుమార్, సీసీఓ అధ్యక్షుడు అనూప్, సీఆర్పీ ప్రధాన కార్యదర్శి రాజేష్, వెంకటేష్, పీజీ సీఆర్టీలు అన్నపూర్ణ, స్వప్న, పీటీఐ అధ్యక్షుడు సత్యనారాయణ, రమేష్, ప్రకాష్, తిరుపతి, దేవేందర్, మహేష్, శివరాం, ప్రసన్న, స్వప్న, విజయ, బాబు, తిరుపతి, సుభాష్, సతీష్ పాల్గొన్నారు.

ప్రతి విషయంలో పోటీతత్వం ఉండాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రతిదానిలో, ప్రతి విషయంలో పోటీతత్వం ఉండాలని గెలవడానికి ప్రయత్నం చేయాలని, ఎంపీ గోడం నగేష్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో లిటిల్‌స్టార్ పాఠశాల వార్షిక క్రీడా పోటీలను అట్టహాసంగా నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. క్రమశిక్షణతో కూడిన విద్య లిటిల్ స్టార్ పాఠశాలలో ఉందని కొనియాడారు. విద్యార్థుల్లో ఎంతో క్రీడా ప్రతిభ దాగి ఉంటుందని, వారిలోని నైపుణ్యాలను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలన్నారు. అదేవిధంగా తల్లిదండ్రులు సైతం వారిని నిరంతరం ప్రోత్సహించాలని తెలిపారు. అప్పుడే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ వెలికితీయడానికి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కమలాకర్ రెడ్డి, పెటా సంఘం జిల్లా అధ్యక్షులు పార్థసారథి, ఎన్ఎస్ఐ డిఫెన్స్ అకాడమీ చైర్మెన్ రాకేష్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వరూప, వ్యాయామ ఉపాధ్యాయులు రాహుల్ అగార్కర్, జ్యోతి స్వారాన్, రమేష్, ప్రత్యూష, అరుణ, క్రీడా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు మహాసభలకు గోవింద్ నాయక్ హాజరు

నవతెలంగాణ-ఉట్నూర్

ఆరో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు విజయవాడలో ఆదివారం జరిగాయి. ఉట్నూర్ మండలంలోని హస్నాపూర్ గ్రామ నివాసి ఉట్నూర్ సాహితీ వేదిక సభ్యులు గోవింద్ నాయక్ మహాసభలకు హాజరై తన ప్రసంగాన్ని విన్నవించారు. అనంతరం సారత్య సంఘం గౌరవాధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జీవి పూర్ణచంద్‌ల చేతుల మీదుగా అవార్డు పొందారు. రచయిత వేదిక సభ్యులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-బోథ్

మండలంలోని సొనాల గ్రామానికి చెందిన కొస్మెటి దేవిదాస్ భార్య ఇటీవల అనారోగ్యం మృతి చెందింది. ఆదివారం విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సదానంద్, నాయకులు సుధీర్‌రెడ్డి, చిలుకూరి భూమయ్య, ముండే పాండురంగ్, ముండే రాహుల్, రమేష్ పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ డీవీ. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని, నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు తీసుకుంటుందన్నారు. వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 1 గంటలోపు ముగించుకోవాల్సి ఉంటుందని సూచించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సర వేడుకలలో మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ ఎంతో మంది తమ ప్రాణాలను కోల్పోవడం, తమ అవయవాలను కోల్పోయి విగత జీవులుగా మారుతున్నారని తెలిపారు. ఎవరైనా మత్తు పదార్థాలను వినియోగించడం లాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రధానంగా ఈ వేడుకల సమయంలో యువకులు మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పోలీసులకు పట్టుబడితే జరిమానాతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని హెచ్చరించారు. అలాగే వేగంగా వాహనాలు నడపడం, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురిచేసే విధంగా వ్యవహరిస్తే వాహనదారులకు చట్టపరమైన చర్యలుంటాయన్నారు. రోడ్లపై ట్రాఫిక్ సమస్యలు రాకుండా ట్రాఫిక్ సిబ్బందితో పాటు స్థానిక పోలీసుల అధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లోను ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే విధంగా బహిరంగ ప్రదేశాల్లో నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తే చర్యలుంటాయని వివరించారు. పోలీసు ఆంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

కల్లుకు గొబ్బలు కరువు..

నవతెలంగాణ-లింగంపేట్

తమ గీత వృత్తినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న గీత కార్మికులకు మట్టితో తయారు చేసిన గొబ్బలు కరువు కావడంతో ఈత చెట్లకు కల్లుకోసం ప్లాస్టిక్ బిందెలనే కడుతున్నారు. ఈ వృత్తిని జిల్లా వ్యాప్తంగా వందలాది మంది గీత కార్మికులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. చెట్టు నుంచి కల్లు గీసేందుకు గొబ్బలు కరువవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కామారెడ్డి జిల్లాలోని పలు గ్రామాల్లో ఈతవనాలు అధికంగా ఉన్నాయి. జిల్లాలోని దోమకొండ, మాచారెడ్డి, రామారెడ్డి, లింగంపేట్, నిజాంసాగర్, నాగిరెడ్డిపేట్, బాన్సువాడ, రాజంపేట్, మహమ్మద్‌నగర్, నసురుల్లాబాద్ తదితర మండలాల్లో ఈతవనాలు ఎక్కువగా ఉన్నాయి. గీత కార్మికులు కల్లుగీత వృత్తిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారు. అయితే స్వచ్ఛమైన ఈత కల్లు ఆరోగ్యానికి మంచిదని పలువురు ఆరోగ్య నిపుణులు సూచిస్తుండటంతో ఈత కల్లుకు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో యువకులు, పెద్దలు ఈత కల్లు తాగేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే పూర్వకాలంలో ఈత కల్లు కోసం ఈత చెట్టుకు కుండలు (గొబ్బలు) కట్టేవారు. ఈత వనాలకు కట్టే గొబ్బలను ఆకతాయిలు పగులగొడుతుండటంతో కల్లును, గొబ్బలను నష్టపోతున్నామని గీత కార్మికులు చెబుతున్నారు. అలాగే రానురానూ గొబ్బలు మాయమవుతున్నాయి. మట్టి గొబ్బల ద్వారా వచ్చిన కల్లును సేవిస్తేనే బాగుంటుందనే అభిప్రాయం కల్లుప్రియుల్లో వ్యక్తమవుతోంది. అలాగే మట్టితో తయారు చేసిన గొబ్బలు గతంలో విరివిగా విక్రయించేవారు. ప్రస్తుతం మట్టి దొరకకపోవడంపాటు, తయారు చేసినా గిట్టుబాటు ధర రాకపోవడంతో వాటిని కుమ్మరులు తయారు చేయకపోవడంతో గీత కార్మికులకు చేసేదేమీలేక ప్లాస్టిక్ బిందెలను ఈత చెట్లకు కడుతున్నారు. ఒకవైపు ప్లాస్టిక్‌ను నిషేధించాలని, ప్లాస్టిక్‌ను ఎక్కువగా ఉపయోగించవద్దని ప్రభుత్వం సూచిస్తోంది. స్వచ్ఛంధ సంస్థలు సైతం ప్రచారం నిర్వహిస్తున్నాయి. కానీ మట్టి గొబ్బలు కరువవడంతో తప్పని పరిస్థితుల్లో గీత కార్మికులు మట్టి గొబ్బల స్థానంలో ప్లాస్టిక్ బిందెలను కడుతున్నారు.

కస్తూర్బా పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ల నియామకం

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఆదివారం సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బి శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ.. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ 20 రోజులుగా సమ్మె చేస్తున్నా పరిష్కారం చూపించకుండా అధికారులు కస్తూర్బా పాఠశాలలో ప్రత్యేక అధికారులను నియమించడంతో వారికి పుష్పగుచ్చం అందజేసి నిరసన తెలిపినట్టు ఆయన అన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. గతంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరసన వ్యక్తపరచిన సమయంలో హనుమకొండలో సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నాకు అప్పటి పిసిసి అధ్యక్షుని హొదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వచ్చి మీ సమస్యను తాము అధికారంలోకి రాగానే 10 నిమిషాలలో పరిష్కరిస్తామని హామీనిచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి అధికారంలో ఉండడం వల్ల తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. రెగ్యులరైజేషన్ రాష్ట్రంలో కొత్తెం కాదని ఐకెపి, వీఆర్ఏలను, కాంట్రాక్టు లెక్చరర్‌లను రెగ్యులర్ చేశారని ఆయన గుర్తు చేశారు. తమకు రెగ్యులరైజేషన్ చేయడంలో ప్రభుత్వానికి ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన అన్నారు. సమగ్ర శిక్షలో అన్ని విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులను నియమించుకోవడం కొరకు అప్పటి ప్రభుత్వం, అధికారులు పత్రికా ప్రకటనలు ఇచ్చి జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ముగ్గురు మెంబర్లతో కమిటీ వేసి ఈ నియామకాలు రోస్టర్ కం మెరిట్ ప్రకారం ఎంపిక చేశారని తెలిపారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలని అలాగే సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి పేస్కేల్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిజాంసాగర్ మండల విద్యాధికారి వై.తిరుపతిరెడ్డి, మహమ్మద్‌నగర్ మండల విద్యాధికారి ఎల్.అమర్‌సింగ్, కేజీబీవీ ఇంచార్జి, స్పెషల్ ఆఫీసర్ సమత, ఎంఐఎస్ కోఆర్డినేటర్ జె.రాజు, సిఆర్పిలు కె.వెంకటరామగౌడ్, వి.శంకర్‌గౌడ్, పి.నర్సింలు, బి.శ్రీధర్ కుమార్, పిటిఐలు జి.హరీష్, కె.భూమయ్య కేజీబీవీ ఉపాధ్యాయులు రజిత, సరిత, రమాదేవి, పర్జన సిబ్బంది అనిత, కవిత, లావణ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులు ఐక్యతగా ఉండాలి

నవతెలంగాణ-తాడ్వాయి

ఆర్యవైశ్యులు ఐక్యతగా ఉండాలని ప్రముఖ సైంటిస్ట్, బీజేపీ రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి అన్నారు. ఆదివారం అబ్దుల్ నగర్ శివారులోని ఓ అతిథి గృహంలో జరుగుతున్న నియోజకవర్గ ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. వైశ్యులు ఐక్యతగా ఉండి అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని అన్నారు. నియోజకవర్గ వైశ్యులలో పేదలకు వైద్య, విద్య సౌకర్యానికి తన వంతు కృషి చేస్తానని, దిగులు చెందవద్దని తెలిపారు. తాను అండగా ఉండి ఇండ్లు లేని పేదలు నిర్మించుకునేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. వైశ్య భవనం నిర్మాణం చేపట్టుకుంటే 2000 గజాల స్థలాన్ని ఇస్తానని అన్నారు. చిన్నపాటి సమస్య వచ్చిన తన సంప్రదిస్తే సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా మండలాల అధ్యక్షులు, మహిళలు, గంగ చరణ్ గుప్తా, పడకంటి శ్రీనివాసులు, కిషోర్ గుప్తా, కాసెట్టి చంద్రశేఖర్ గుప్తా, జూలూరు వేణు గుప్తా, పడకండ రాజు గుప్తా, పార్సి చంద్రమౌళి గుప్తా, నియోజకవర్గ ఆర్యవైశ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.